RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

TV4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 139 శుక్రవారం మార్చి 14 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH




# దర్జాగా కబ్జా

## పెంచికల్ దిన్నె చెరువు ...

-కబ్జాల నుండి చెరువును కాపాడండి
-కన్నెత్తి చూడని అధికారులు
-కబ్జాల కోరల నుంచి చెరువు కుంటలను కాపాడండి
-చెరువును పూడ్చిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి,
-రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు
-కలెక్టర్,ఎమ్మార్వో , ఇరిగేషన్ డిపార్ట్మెంటు, వారికి ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన కన్నెత్తి చూడని వైనం
-ఇంతవరకు ఒకరి పైన కూడా కేసు నమోదు కాకపోవడం పై గ్రామ ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు
-మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఇలాఖలో కబ్జాకు గురి కావడం
-గతంలో పలు సంఘాల నాయకులు ఎన్ని వినత పత్రాలు అధికారులకు ఇచ్చిన స్పందన కరువు
బిదర్జాగా పెంచికల్ దిన్నె చెరువు కబ్జా
బిఅక్రమ దారులపై నిఘా ఉంచి తక్షణమే చెరువును కబ్జా కాకుండా చూడాలి
బిభూ కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసుకోండి
బిచెరువు పరిరక్షణకు చుట్టు కంచెను నిర్మించండి

మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె గ్రామంలో సుమారు 150 ఎకరాల విస్తీర్ణం లో గల చెరువు 70, నుంచి80 ఎకరాలకు పైచిలుకున కబ్జా కి గురి కావడం జరిగింది చుట్టుపక్కల గల రైతులు కొంతమంది అందిన కాడికి ఫ్రంట్ బ్లేడ్ టాక్టర్ల సాయంతో వ్యవసాయ మడులుగా అచ్చుకట్టుకొని తమ సొంత పట్ట పొలాలుగా దర్జాగా వ్యవసాయం చేస్తున్నారని పలువురు రైతులు వివిధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధి పత్రిక కు టీవీ ఛానల్ కు తెలిపారు ఇప్పటికీ 80 ఎకరాలకు పైగా కబ్జాకు గురైందని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి ఒక రైతుకి మూడు ఎకరాల పొలం ఉంటే దాన్ని 5 ఎకరాల మేర భూమి సాగు చేస్తున్నారని ఆరోపణలు ఎవరైతే కబ్జా చేయడానికి ప్రయత్నం చేసిన ఫ్రంట్ బ్లేడు ట్రాక్టర్లను సీజ్ చేస్తే భవిష్యత్తులో ఏ ఒక్క రైతు కూడా మళ్ళీ చెరువు కబ్జాకు తెరలేపడని చెరువును కాపాడడం కోసం మండల రెవెన్యూ అధికారులు ఈ దిశగా చర్యలు చేపట్టాలని పెంచికల్ దిన్నె రైతులు నాయకులు కోరుతున్నారు ఎంతవరకు కబ్జా అయినదో ల్యాండ్ సర్వేయర్ ద్వారా సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని ఇరిగేషన్ అధికారులు కూడా స్పందించి ఎంతవరకు కబ్జాకు గురయిందో వెలకిదీసి కబ్జా చేసిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలి దీనితో బోరు బావులలో గల భూగర్భ జలాలు పైకి వచ్చి బోరు బావుల ద్వారా నీరు సమృద్ధిగా వస్తుందని రైతులు కోరుతున్నారు నీటిమట్టం తగ్గి తమ ఉపాధి కోల్పోయి రోడ్డున పడాల్సి వస్తుందని రైతులు ఆవేదన.కబ్జాకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి పూర్వం చెరువు నిండుకుండ వలె ఉండేదని నేడు చెరువు మూడు వైపులా కబ్జాలకు గురైంది చెరువు పరిరక్షణకు పూర్తిస్థాయిలో సర్వే చేయాలి చెరువులను పూడుస్తూ పొలాలు చేసుకోవడం పై చెరువు సభ్యత్వం ఉన్న సభ్యులు, మత్స్యకారులు రేపు రేపు చుట్టూ ఉన్న పొలాల రైతులకు మాకు బావులు బోర్లు ఎండిపోయి నీళ్లకు ఇబ్బంది పడతారు కాబట్టి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి లేనియెడల ఎంతవరకైనా సిద్ధమే పెంచికల్ దీన్నే గ్రామ ప్రజలు, వివిధ సంఘాల నాయకుల డిమాండ్,



ఇంజమూర్ వెంకటయ్య
నేరేడుచర్ల టిడిపి మండల అధ్యక్షుడు

# అక్రమ అరెస్ట్



## -దళిత బందు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం..

## -హుజూర్ నగర్ దళిత బంధు సాధన సమితి కన్వీనర్ గురవయ్య..

మనప్రజాప్రతినిధి///హుజూర్ నగర్ : దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోగిల మహేష్ ను గురువారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం నిరసిస్తూ, హుజూర్ నగర్ నియోజకవర్గ దళిత బంధు సాధన సమితి కన్వీనర్ నందిపాటి గురవయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ పక్షాన ఎలాంటి పిలుపు లేకున్నా దళిత బంధు లబ్ధిదారులు ఎలాంటి కార్యక్రమాలు చేయకున్నా, ఈ ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం పూర్తవుతున్న ఓపికతో ప్రభుత్వ అధికారులకు, మంత్రులకు వినతి పత్రం ద్వారా విన్నవించుకున్నామే తప్ప ప్రభుత్వం పైన ఎక్కడ కూడా విమర్శలు కానీ ఒత్తిడి కాని తీసుకురాలేదు. కానీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారన్న అక్కసు తోటి ఈ ప్రభుత్వం బుధవారం రోజు నుండి దళిత బంధు నాయకులను అరెస్టు చేయడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని విమర్శించారు. ఇదే కనుక పునరావృతం అయితే భవిష్యత్తులో అన్ని పార్టీలలో ఉన్న దళిత నాయకులను, దళిత ప్రజాప్రతినిదులను,ప్రతిపక్ష నాయకులను కలిసి మాకు మద్దతు తెలిపే విధంగా,మా పోరాటానికి సంఘీభావం తెలిపే విధంగా కోరుతామన్నారు.గత ప్రభుత్వం మాకు ఇచ్చిన నిధులను విడుదల చేయకుండా ఇలాంటి అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి అరెస్టులు ఎన్ని చేసినా మా దళిత బంధు లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు ఎలాంటి అరెస్టులకు భయపడేది లేదన్నారు




# పొనుగోడు పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



మనప్రజా ప్రతినిధి//పొనుగోడు: ఎం పీ పీ ఎస్ పొనుగోడు పాఠశాల నందు పిల్లలే ఉపాధ్యాయులైనటువంటి సందర్భంలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంక రెడ్డి ,సీనియర్ ఉపాధ్యాయులైనటువంటి మేకల సందీప్ కుమార్, బసవ కోటేశ్వరరావు , పోకల సుధాకర్ రాజశేఖర్ , పురుషోత్తం , ఎర్రా కృష్ణారెడ్డి , అదేవిధంగా ఈ పాఠశాలలో రిటైర్డ్ అయినటువంటి అందె సత్యం పాల్గొనడం జరిగింది. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంలో పిల్లలను పాఠశాల బృందం అభినందించారు